2668

సమాలోచన



జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక

సంపాదకుడు: విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి.

సంపుటము 11 | రాజమహేంద్రవరము 16-3-1988 (1-4-1988) | సంచికలు 10, 11

→ ఈ సంచికలో ←

రాబోవు సంచికలో - గౌరీవిలాసం, చాసిరాజా అసంపూర్ణ నవలలు, సంస్కృత సాహిత్య చరిత్ర, కథకచక్రవర్తి చింతా దీక్షితులు [illegible] ఉంటాయి.

1, 16 తేదీలలో ప్రచురింపబడును.

చందా : సంవత్సరమునకు రు. 12.00.
అర్ధ సంవత్సరమునకు రు. 6.50.

విడిప్రతి [illegible]

★ సమాలోచన ★

* జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక *

సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి

Retired Telugu Lecturer, V. T. J. College, Rajahmundry.

రవివర్మ చిత్రాల్లో కరుణరసం

— శ్రీ జి. శ్రీరామమూర్తి

"ఏకో రసః కరుణ ఏవ నిమిత్తభేదా
ద్భిన్నః పృథక్పృథగివాశ్రయతే వివర్తాన్
ఆవర్త బుద్బుద తరంగమయాన్ వికారా
నంభో యథా సలిలమేవ హి తత్సమస్తమ్"

అని భవభూతి మహాకవి కరుణరసాన్ని కొనియాడి దాని మాహాత్మ్య స్వరూపాన్ని వివరించారు. ఒక వ్యక్తి ఎంతటి భాగ్యవంతుడైనప్పటికీ అతని జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా కరుణ రసాకృష్టుడు కాక తప్పనట్లే, కవి అనిపించుకొన్న వాని కావ్యాల్లో ఎక్కడో ఒకచోట కరుణానికి తావుండక తప్పదు. చిత్రకారుని చిత్రాల్లో కరుణరసాన్ని పోషించిన చిత్రాలు కూడ ఉండడం సహజం.

సుమారు రెండువేల సంవత్సరాల నుంచి దేదీప్యమానంగా వెలుగుతూవచ్చి, పందొమ్మిదో శతాబ్దాంతానికి ఆరిపోతూ ఉన్న చిత్రకళాజ్యోతిని చమురుపోసి, వత్తి ఎగద్రోసి, వెలుతురు ప్రసాదింపజేసిన ధన్యజీవి, ఆధునిక భారతీయ చిత్రకారుల్లో తనకంటూ ఒక స్థానాన్ని, ప్రత్యేకతను సంతరింప చేసుకొన్న మహోన్నత మానవమూర్తి, చిత్రకళారాధకుడు రవివర్మ, 'రవివర్మకే అందని ఒకే ఒక అందానివో!' అన్నంతఖ్యాతిని గడించారు వీరు.

రవివర్మ అనేక పురాణాల్లోని, కావ్యాల్లోని ముఖ్య పాత్రలను, సన్నివేశాలను ఆధారంగా చేసుకొని తన చిత్రకళానైపుణ్యంతో అనేక పౌరాణిక చిత్రాలను నిర్మించారు. వీరు పురాణ కథా విషయ చిత్రాలను నవరసాలుట్టిపడునట్లు చిత్రించారు. రసోత్పత్తి విషయంలో కవికంటె చిత్రకారుడు ఎక్కువగా శ్రమించాలి. చిత్రకారుడు కూడా శృంగార రసోత్పత్తి కలుగజేయడంకంటె కరుణరసోత్పత్తికి అధికంగా శ్రద్ధ వహించాలి. శృంగారం బాహ్యప్రకృతికి సంబంధించింది కాగా కరుణం అంతఃప్రవృత్తికి సంబంధించింది. చిత్రంద్వారా కరుణరసోత్పత్తి కలుగజేయడం పరిణత ప్రజ్ఞాలైన కొందరు చిత్రకారులకే సాధ్యమవుతుంది. అట్టివారిలో రవివర్మ ఆద్యుడు, ఆరాధ్యుడు.

రవివర్మ కొన్ని పౌరాణిక చిత్రాల్లో కరుణరసాన్ని ఎంతో సామర్థ్యంతో పోషించారు. వీరు చిత్రించిన అనేక పౌరాణిక చిత్రాలను రూపకల్పన చేయదలచిన కొట్టిలక్ష్మి నరసింహంగారు ఆయా చిత్రాలను మాలికల్లో అభివర్ణించి కరుణరసాన్ని ద్విగుణీకృతంచేసి మరింతగా తారస్థాయికి చేర్చారు. ఆవిధంగా రవివర్మచే చిత్రించబడి, లక్ష్మి నరసింహంగారిచే మాలికారూపం దాల్చిన కరుణరసోచిత చిత్రాలను పరిశీలించడమే ఈ వ్యాసోద్దేశం.

రవివర్మ చిత్రించిన 'మోహినీరుక్మాంగద' కరుణరసోచిత చిత్రాల్లో ఒకటి. ఈ చిత్రంలో మోహినిచేత పురికొల్పబడి బాలుడైన కుమారుని చంపడానికి ఉద్యుక్తుడైన రుక్మాంగదుడు, వాని ప్రక్కనే మూర్ఛపడిన వింధ్యావళీదేవి, ఆమె చుట్టు ప్రజలు సమర్థమైనరీతిగా చిత్రింపబడ్డారు. అయితే చిత్రపటాలవలన అందులోని ఆయాపాత్రల బహిఃప్రకృతినిబట్టి మాత్రమే కరుణ రసోత్పత్తి జరుగుతుంది. ఈ చిత్రం చేత ప్రభావితులైన కొట్టివారు 'రుక్మాంగదుడు' అనే మాలిక ద్వారా కరుణరసాన్ని ద్విగుణీ[illegible]

'ను. మాలికలో ఆయా పాత్రల మనః ప్రవృత్తిని చిత్రించడం వలన కరుణ రసాన్ని మరింత వివరంగా చిత్రించడానికి వీలవుతుంది. దుర్యోధనుని చంపి భీముడు ఉద్యుక్తుడుగా సంధ్యావళీ దేవి పతి కారణమైన సౌహిని ని, సూ

పాపలక్ మెసఫ్రు గొద్రాలైన యా ఘ్రీ నీ, కే కానక్ లభియించే హా! నా! నీ, తెల్లవడిన్ ధాత్రి పైఁ, ండక్ నిలుకంగ జేర్తు"

ని పెల్లుబికిన శోకాన్ని అపురూపంగా వ్యక్తపడింది.

పతిం విమిత్తం తనను జంపడానికి సిద్ధపడిన తండ్రితో ధర్మాంగదుడు ఆందుమై సాకంతంబును ద్రుంచి, సతమాసైనన్ నిల్పుకొమ్మ' అనే (భక్తిని) మాటలు వింటే హృదయం కద లిపోతుందా!

ఊర్వశిపురూరవుల చిత్రంలో తనను వదిలిపెట్టి పోవుచున్న ఊర్వశి వెనుక పరుగెత్తుతున్న పురూరవుడు చిత్రించబడ్డాడు. ఈ చిత్రానికి మాలిక వ్రాస్తూ సెట్టివారు ఊర్వశి వెంటబడిన పురూరవుడు 'పోదు వే పైదలీ! చనుటతో సరిపెట్టక, నా ప్రాణనా, యముపులను దోచుకొంచు పోయెదవా ఇంటికి నాకెట్టులా, సఖీ మతి నిల్చి?' నని హృదయ విదారకంగా రోదించాడని వర్ణించి కరుణ రసాన్ని పోషించారు

రతివిలాపం, అనే చిత్రంలో అసువులు కోల్పోయిన ఇందుమతిని పట్టుకొని ఏడుస్తున్న అజుడు చిత్రింపబడ్డాడు. ఈ చిత్రాన్ని ఆధారంగా చేసికొని సెట్టివారు వ్రాసిన 'అజవిలాపం' అనే మాలికలో ఆ కాంతను దుఃఖం వర్ణనాతీతం. విగతజీవి అయిన ఇందుమతిని తన అంకంలో చేర్చుకొని అజుడు ఈ విధంగా దుఃఖిస్తాడు.

'నిజముగ జీవముల్ దొరగి
నీవు నను న్విడనాడిపోతివే,
బుజామతి, రూపసుధామతి
యిందుమతీ, సుకృతీ, సతీ!
.. ..
గజగమనా ఆకాలమృతి
గంటివే! అయ్యయో! అయ్యయో! అయ
యొ! జగతి నొంటినన్ విడుచు
చుంటివే! నమ్మగఁ జాలఁ జాల, ఈ
ప్రజలిక నేల? రేల సిరి?
రాజ్య మిదేటికి? జీవ మేల? యూ
త్మజానిటుమీదటన్, దశర
థా! యను పెద్ద లే! నాథ! యంచును
దుఃఖ జయుగ కాంతర స్థితిని
బొందు పెళ రోదనము చెన్ .. లోచనాం
బుజముల క్రుపుల్ హిమము
పోలికఁ దోచుటఁ జేసి గాసిచే
గలిబిలియైన మోము కెడగాఁ
గడుఁ జూచిన వాలాయముగ్రముచ్,
గజగ జలాడు మేను, సది
కంబగు వారికి గుర్తులై చెలం
గజుడనిథంగి నేడ్చె; అది
గన్గొన, రాయినం గరంగ వే?'

ఈ స్థితిలోనున్న అజునిగోడు వింటే రాతి గుండె సైనా కరుగుతాయంటే ఎంత పాషాణహృదయుడైనా చలింపక మానడు కదా! ఈ చిత్రం ద్వారా అటు రవివర్మ, మాలిక ద్వారా ఇటు సెట్టివారు కరుణరసాన్ని 'న భూతో నభవిష్యతి' అన్నట్లు పరిపోషించారు.

'సీ తా శో కం' అనే చిత్రంలో అశోకవనంలో విలపిస్తున్న సీత చిత్రించబడింది. ఈ చిత్రమాధారంగా సీత విలపిస్తున్న తీరును, స్థితిని సెట్టిలక్ష్మీనరసింహం గారు మాలికలో హృద్యంగా వర్ణించారు.

'కన్నులం, బృహదతి సాంద్రధారలు స్రవింపగ, ప్నానము లేని మేనుక
ల్మషమున గాలకాలమున
మబ్బున మాసిన చంద్రు రైవడిన్
నుసుము తొలంగు మోము తన
శోకము తెల్ప, నశోక వాటిలో
రుషుమణ ధ్వవత్థనలింబడిన
చాడ్పువనుందె విషణ్ణ చిత్తయై'

ఈ స్థితిలోనున్న సీతను చూస్తే కంట తడిపెట్టని వారుండరు కదా. మరి ఇక్కడ కరుణాని కేమి కొదువ?

'దమయంతీ విలాపము' అనే చిత్రంలో అరణ్యం మధ్యలో ఒంటరిగా విలపిస్తున్న దమయంతి చిత్రింపబడింది. ఈ చిత్రానికి మాలికాపరంగా రూపకల్పన చేస్తూ సెట్టివారు దమయంతి యొక్క దయనీయమైన స్థితిని కళ్ళకు కట్టినట్లు వర్ణించారు. ఘోరారణ్యంలో నలునిచే ఒంటరిగా విడిచిపెట్టబడిన దమయంతి

'హా! నాథా, కరుణాసనాథ, యిటుల
న్యాయంబుగా నన్నువి
ర్మానుష్యంబయినట్టి ఘోరవనసీ
మన్ డించి చన్నావె? యే
దీ నామీఁదగలట్టి నీ కరుణ యే
దీ నీదు ప్రేమంబు? ..
ప్రాణేశా ఇక నాకు దిక్కెవరు? ...
మేనో శరస్సో తెగం
గానీ చేతను ద్రుంచిపోవ కెడ ని
కృష్టంబు లేకుండు! చు
క్కానుం బాసిన యోడరీతి నయింం
గాంతుండ, నీవుండమిన్,
గ్లానింబొందితిఁ, గావ్ర మండి, నికఁ దా
కన్ దుర్భరంబు'

అని రోదిస్తుంది. ఈ రోదన చిత్రంలో మనకు వినిపించదు కదా! ఇది విన్న ఎవ్వరికైనా హృదయం నీరైపోతుంది కదా!

హిత్యకోవిద శ్రీ రామంగారి

శ్రీ సాహిత్య భారతి

'సాహితీకౌముది' పి. మోహన్, ఎం.ఏ. (త్రి) ఎం.ఎడ్.,

రతిలోక. భారతి వెలుగును కోరది. తసహితమైంది సాహిత్యం. వేలుగోరి లుగును వేల్పార్చేది సాహిత్య భారతి. సహితమైన సాహిత్య భారతి మాన నిలో వెలుగులను మేల్కొల్పి వేల్గోరు లముల తల్లి. భారతీయులు ఆత్మవిద్యాసంప న్నులు. అటువంటి ఆత్మవిద్యా కుటుంబా గామంలో వికసించిన సాహిత్య సుగంధ సుమం శ్రీరామంగారు. వారి మానససరో వరంలో రెక్కవిప్పుకొన్న పరమరాజ హంసి 'శ్రీసాహిత్య భారతి.'

కళమ్మాయి వరించి శ్రీరామంగారిని కళాస్నాతకుణ్ణి చేసింది. న్యాయశాస్త్ర కుమారి వరించి వీరికి న్యాయపట్టా నందం చింది. బోధనా కుమారి వరించి వీరిని ఆత్మబోధకుణ్ణి చేసింది. సాహిత్యకుమ మారి వరించి భారతీతీర్థంలో సాహిత్య గోవిదుణ్ణి చేసింది అమాయికత, ఆత్మీయత

కాబట్టే కవి దమయంతిని 'శోకమిటు భామారూపమందాల్చెనో నా నిట్టూ ర్పులు వుచ్చుచుండె' నని వర్ణించి కరు ణాన్ని ఉన్నతోన్నత శిఖరాలు అధి ష్ఠింపజేశారు.

ఈ విధంగా తన చిత్రకళ ద్వారా కరుణరసాన్ని పోషించి మనకు అందం చిన చిత్రకళారాధకుడు, రవివర్మ, వాటిని మరింతగా పాఠకులకు సన్నిహి తం చేసిన 'సాహిత్య కళాపిపాసి' ఆత్మీ నరసింహంగారు చిరస్మరణీయులు.

—...—

వీరికి పుట్టుతోడవుళై, కట్టని సామ్ముళై భావించాయి. వీరి పుట్టినిల్లు సుమతి, తాకిన మమత తమ ఆశీస్సులు పొందగోరి వచ్చిన వారిని 'అబ్బాయొచ్చాడే!,అమ్మా యొచ్చిందే' అని అర్ధాంగి అన్నపూర్ణమ్మ గారికి పరిచయం చేస్తూ పలుకరించే తీరులో పులకరించి పరిమళించే ఆత్మీ యత.

శ్రీరామంగారి మేధా సౌధంలో ఎన్నోగదు లున్నాయి. ఒక్కొకటి ఒక్కో సాహితీప్రక్రియాకుమారికి ఆంకితమైంది. నిత్యవసంత సాహితీ ప్రాంగణములో జీవిత చరిత్రకుమారి జీవుని మెడలో పూల హారము వేసింది. కథాకుమారి కావ్యాం జలి ఘటించింది. విమర్శనాకుమారి సాహిత్య సౌరభాలను పంచింది. వ్యాస కుమారి పారిజాతాల నందించింది. భక్త రంజని భక్తిరసాలను కురిపించింది. కథ ప్రదముగా గీతమాలిక వేయిపాదాల నృత్యము చేసింది. వాణి రవీంద్రుని ప్రత్య క్షం చేసింది. స్తవసుందరి కాశీవిశ్వేశ్వ రుని దర్శింపజేసింది. సంపెంగ అష్టోత్తర మాల అందించింది. ఆకాశవాణి మోహి మహాలును చూపింది. ఇప్పుడే సాహిత్య భారతి పుష్కరకుసుమ కోమలాంగిగా పుష్కలంగా సాహిత్యపరిమళాలను వెద జల్లింది.

ఈ శ్రీ సాహిత్యభారతి పాదపద్మా లను పన్నెండు వ్యాసాక్షర సుమాలతో శ్రీరాంగారు అర్చించారు. ఈసుమాల్లో మల్లి గుబాళించింది. మారిజన వంద్యుడు, మల్లినాథ సూరి పదవాక్యప్రమాణపారా వార పారీణమూర్తిమత్వాన్ని, మహో

మహోపాధ్యాయ విమర్శనాశిల్పాన్ని శ్రీరామంగారు మనకందించారు తొలిగా కాళిదాసత్రయానికి సూరి రచించిన సంజీ వనీవ్యాఖ్య మంచి ముత్యాలతోనూ, రత్నాలతోనూ కూడిన మహాసముద్రమట. వేదాంతాలంకార శాస్త్ర సాహిత్యాలలో ప్రతి భావ్యుత్పత్తులుగల సూరి కోటికరం వారికి డాక్టరేట్లు ప్రసాదించగల డట. ముండంజవేయం డని సుఖానిస్తున్నారు శ్రీ రామంగారు.

మరుగుపడిన సత్యాణిముత్యాలను వెలికి తీయగల సాహిత్యపురాతరి శ్రీరాం గారు. అందుకే ఆటపాటవేటి అష్టావ ధాన ప్రతిభాపాటవాలను పట్టి పంచగలి గారు. గంజాం నది ఒడ్డున లోకనాథ మహేగ్రామంలో వన భోజనానంతరం తొలి అష్టావధానము చేసిన శ్రీదాసుగారు తిరుపతి వేంకట కవుల్లా కోకవైష్ణవసం డితునితో కలిసి అష్టావధానము చెయ్యా టం, రాజమండ్రి అవధానములో కందు కూరివా రిచ్చిన కఠంతల శ్లోకానికి అను పుగా తేట తెలుగు గీతాన్ని చెప్పటమూ, విశాఖపట్నము అవధానములో సింపుల్ ఈక్వేషన్ నోటితోసాల్వ చెయ్యడమూ, గ్రీకు భాషలోగల 50 మాటలను వ్యస్తా క్షరీ ప్రక్రియలో ఉటంకించటం, ఏక సంధాగ్రాహిత్వాన్ని నిరూపించటము వంటి అద్భుత విశేషరత్నాలను వీరి అం దించిన శ్రీరామంగారు ధన్యజీవి.

భాషాకుటుంబంలో సంస్కృతస్థానా న్ని గురించి విపులంగా వివరించిన శ్రీరా మంగారు – నోబుల్ బహుమతి పొందిన ఇలియట్ సైతమూ సంస్కృత పదాలను తన ఆంగ్లరచనలలో ప్రయోగించి, ఆధు నిక యుగంలో గీర్వాణభాషాప్రాశస్త్యా న్ని నిరూపించా రని తెల్పుతూ ఇది ఎంతమాత్రం మృతభాషకా (రా) దని

వాక్యవ్యాఖ్యానిస్తూ సవ్యంగా లేని గ్రంథానికి నేటి యువకులు కంకణం కట్టుకోవాలని సూచించటం ముదావహం. శ్రీరామంగారికి సంస్కృతంపై గల ఎక్కువ మక్కువకు ఈ వ్యాసం మచ్చుతునక.

పాణిని నుండి నేటివారివరకు వ్యాకరణ-వాఙ్మయ ప్రవాహపు మలుపులను అందంగా చిత్రించిన కలంతో గల శ్రీరామంగారు వృత్తివిచారణాంబుధిని తరచి సాధించి అందించిన వ్యాకరణామృత భాండమే నాల్గో వ్యాసం.

కవితయినా, శాస్త్రమైనా వాటికొండ కొమ్మచి నిల్పి నిలిగేది తాత్త్విక దర్శనమే. వ్యాకరణ దర్శన ప్రతిపాదిత స్ఫోట వాదాన్ని పరిశీలిస్తూ శ్రీరామంగారు స్ఫోట శబ్ద నిర్వచనమూ, శబ్దాద్వైతమూ, పరాపశ్యంతీ స్వరూప వర్ణనము చేసి 'వ్యాకరణ' మనే సగుణశరీరము ద్వారా 'పర' అనే నిర్గుణబ్రహ్మమైన స్ఫోటాన్ని దర్శింప చేశారు.

కళింగాంధ్ర కవిపుంగవులైన శ్రీభోగరాజు నారాయణమూర్తి గారి కావ్యకుమారి 'ప్రత్యక్ష రాఘవా'న్ని సింహావలోకనం చేస్తూ శ్రీరామంగారు కృతికర్త చూపిన తెలుగు మెలకువలను నాటి సామాజిక స్థితిని, రచనాశిల్పాన్ని పరిశీలనానికి పరిచయం చేస్తూ, కరుణరస మాధుర్యాన్ని చవిచూపారు. భోగరాజు గుండెల్లో గోపన్న గుడికట్టుకున్నాడు. శ్రీరామంగారి గుండెల్లో భోగరాజే కవిరాజై విరాజిల్లాడు.

చదువరికి కావలసింది 'భాషావార్ష్యం' భాషాపరిశోధనంలో దాగిన భావ సూత్రం శాశ్వతం. చిరంతన సత్యాలతో కూడిన భావాలను వెల్లడించడానికి పరాయి భాషాభేదం పనికిరాదు అని నిరూపించింది తోరుదత్తు. ఈమె ఫ్రెంచి భాషలో నవలల్రాసిన ప్రథమ భారతీయ నవలామణి. ఆంగ్ల భాషలో సైతం అనర్గళంగా ఉపన్యసించగలిగి, పాశ్చాత్య భాషా సౌందర్యాన్ని ఆకళింపు చేసికొని తోరుదత్ గూర్చి రసరమ్యముగా ఆమె రచనలోని అందాలను తెలుగుల కందించిన శ్రీరామంగారి సత్కృషి సదా కీర్తనీయం. వీరు అనువాద రచయిత్రిగా, స్వతంత్ర రచయిత్రిగా తోరుదత్తు చేసిన భాషాసేవా ప్రశస్తిని వర్ణించారు. భారతీయ సంస్కృతికి, విజ్ఞానానికి వెలుగుదిద్ది మెరుగుపెట్టి అగ్రతాంబూలం అందుకున్న విదుషీమణి తోరుదత్తును కేవలం రెండు దశాబ్దాల చిరుప్రాయములోనే ఆమెను బలిగొన్న విధిని శ్రీరామంగారు శపించి వంతకుని చేశారు. తోరుపై వారి వాత్సల్యం ఎటువంటిదో కదా మరి!

తొమ్మిది వత్సరాలు నిండక పూర్వమే వేదాధ్యయనంలోను, స్మార్తంలోను సంస్కృతములోను ప్రశంసనీయమైన పాండిత్యాన్ని సంపాదించి, దేశికోత్తములుగా శాస్త్రరత్నాకరులుగా, మహామహోపాధ్యాయులుగా రూపొంది విజయనగర కీర్తికిరీటంగా వెలుగొందిన అపర శారద - శ్రీ తాతా సుబ్బరాయశాస్త్రి గారు. కళాప్రపూర్ణులైన వీరు సుప్రసాదంతో చిత్రపథాలు నడిపిల్లారు. నేటి మన శంకరమఠానికి పూర్వరూపమైన ఉపనిషద్బ్రహ్మ రాయానికి తొలి కులపతులుగానూ. దక్షిణాదినున్న విశ్వవిద్యాలయాలన్నిటా రాయడు శాస్త్రి స్మారకోపన్యాసాలన్నింటిలో ప్రతియేటా వ్యాకరణాలంకార శాస్త్రప్రసంగాలు నిర్వహించాలని సూచించిన శ్రీ రామంగారికి శాస్త్రిగారి పట్లగల గౌరవప్రపత్తులు వెల్లడౌతున్నాయి.

అని పెరుంబు మూర్తుల టొయారప్పు ముగ్గులను ఇంద్రప్రస్థపుర వర్ణనలో చేమకూర చూపాడు. దాన్ని మించిన మించుపల్లి వర్ణనలో 'సురసాల గూర్చి మూర్తి యాత్ర జాలంలీల కృపాంబులన్నింటు, శ్రీ నిడదవోలు వెంకట్రావుగారు తెలుగు పాలు పందించటంతో మించిపోయారు. ప్రతిఅగ్రహారంలో నుడి_నుడి_బడి_గడి_ అంగడి ఉండే వట. కళింగదేశానికి చెందిన ప్రాచీనగాథలో తెలుగు తేనెసోనలు కురిపించారు నిడదవోలువారు. ప్రాగుదేశీయ ఆ మించుపల్లెలో తెల్లసైనట్టి తరవాణి తేటను ఉటంకించిన శ్రీ వెంకట్రావుగారి మాట అటుంచి అటువంటి పద్యాల నుదాహరించిన శ్రీరామంగారి తేటపదను తెలుగు మక్కువను మెచ్చుకుండా ఉండలేను. స్వభావోక్తికి పట్టం కట్టిన యీ మించుపల్లి అవర్ణాలు నేటి గ్రామాలకు సైతం ఒజ్జబంతు అని చెప్పకతప్పదు. నిడదవోలువారి తెలుగు భాషాభిమానమైనా గల అధికారాన్ని కోదాహరణముగా వివరించిన శ్రీ రామంగారు తెలుగుభాష, తెలుగు శబ్దాలలో వ్యాసాన్ని ముగించి అకారాంత పుంల్లు తెలుగుదనముపై తమ మక్కువను ప్రకటించారు.

దీనాకందని, దీనజనాపీయని ప్రభువులో శ్రీరామంగారి కలము దాగుడు మూతలాడింది. ప్రకృతిలో పరమాత్మను చూ(చి) స్తూనే పగటు మానవుని ప్రతినిధిగా ఆవేదన చెందుతూ 'ఒక్క క్షణమైనా మనం యుద్ధరహిత విడిపోకుండా వుండే మార్గం ఏదైనా ఆడుకుండా' మని నవధాతృత్వంలో సర్వార్థసిద్ధి ప్రతిష్ఠయైన పశుపతిని డైరెక్ట్ గా వెన్నదొంగతో వ్యావహారికముగా మాటాడుకొన్న కోరటంలో శ్రీరామంగారి వెన్నమనసు వ్యక్తమౌతుంది. ఆత్మాశ్రయ కవిత్వానికి మార్మిక వాదానికి మచ్చుతునక యీ దాగుడు మూతలు. ఇందులో సైతం అం

పైగా వీరి దాగుడు మూతలకు సాక్ష్యము లభించింది. పాత్రానికీ వ్యాసమే హైలైట్.

కళాప్రపూర్ణులైన తండ్రీకొడుకులు అమరజీవులు. గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారు, వెంకట సీతాపతిగారు శ్రీరామంగారి కలము నుండి తప్పించుకోలేకపోయారు. అనేకంచే, వారే రామంగారి కలంకన్నా సొగసులకు మురిసి అవహేళనం చేసే భాగ్యంటుందేమో! సవర భాషకు వాగనుశాసనుడైన శ్రీవెంకట రామమూర్తిగారితో హిందూకేసరిని చూపారు. భారతీయ భాషలపై పరిశోధనగావించి 'లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా'లో చిరంజీవియైన గ్రియర్సన్ కొరకు సైతం సవాలుచేస్తూ పరిశోధకునిగా వేలెత్తిచూపి 'పరేంగ్ - శేయో' అనే జైపూర్ ప్రాంతపుకొండ భాషను వేర్వేరని నిరూపించి, పరిశోధక సమ్రాట్‌గా వన్నెకెక్కిన సీతాపతి గారు శ్రీరామంగారికి ప్రియతములు.

దాగుడుమూతలాడిన శ్రీరామంగారు 'డెత్ ఆఫ్ సెకండ్ చైల్డ్‌హుడ్' అన్నట్టు 'పాపాయి' లో పాపాయిలా కలిసిపోయారు. అపర కబీర్లై పోయారు. 'లాలీ మేరే లాల్ కీ జిత దేఖూం తిత లాల్ లాలీ దేఖన్ మైం గయీ, మైభీ హోగయి లాల్' అన్నాడానాడు కబీరు. అంటే బిడ్డ వాడు ముద్దుబిడ్డ, ఎటుచూసిన ముద్దు బిడ్డ! బిడ్డను చూడగ పోగ నేనే ఆ బిడ్డనైతి' అన్నాడు. కల్లాకపటం తెలియని పిల్లలా దేవుడూ చల్లనివారే, మరి రామంగారూ అటువంటి కరుణామయులే! అడుగడుగునా ఉత్ప్రేక్షలతో నింపెత్తిన పాపాయి రచనలో 'యూ ...క్ నాట్ ది చైల్డిష్, దట్ కెక్ ది ...ల్డ్ లైక్' అన్న నిజాన్ని అద్దంపట్టారు.

ఈ వ్యాసము సాహిత్యభారతికి నుదుటి తిలకము.

ఇది భావపక్షం. ఇక కళాపక్షం చూద్దాం.

శ్రీసాహిత్య భారతి ఎదపర్యాదపై సహజమధుర కవితాతిలక బిడ్డడు మాటమ్మతో ఊసులాడు తున్నాడు. మరో పోతనలాంటి శ్రీరామంగారు క్రిందనుండి ఎఱ్ఱకలువల్లాంటి నేత్రాలతో శ్రీవాణీ చరణారవింద మరందాస్వాదన సమాసాదిత సాహిత్య వ్యాసంగ వినోదంతో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నారు.

సాహిత్య విద్యాప్రవీణులు, భాషా ప్రవీణులు కన్నుల అన్నుల మిన్నల కుదురు చిందుల అవధానులు పాలమనసు డా|| గోపాలరావుగారు తమ 'శ్రీ' భారతీ వరివస్యలో శ్రీరామంగారి విశ్వరూపాన్ని చూపారు. జీవాత్మ పరమాత్మల్లా 'శారదా మందిరములో' సాహిత్య కుటీరము ఒక్కటై అందగించింది. సమీక్షయంటే ఇది అని డా|| రావుగారు నిరూపించారు.

'స్పష్టమైన వివరణ, సహజమైనభావ పదును పిల్లాగా అల్లుకున్న యీ కృతికి మరొకరి సమీక్షణం అనపేక్షితం' అన్న డా|| గోపాలుని మురళీ నాదవేదంలో మోహనమై పై అంటోంది కలం.

తొలిగా శ్రీరామంగారు మొక్కవారల పనిని చక్కచేసెడు సామిని, కలం ముందై దలి కొడలిని, మిక్కిలి కంటి దేవరను మొక్కటం, తుదిగా గద్యలో తమ గమ్యాదేటో యివ్వటం శ్రీరామంగారికి సంప్రదాయంపై గల ఆరాధన వ్యక్తమౌతుంది. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపం అజునమూర్తి మత్వమే కాదు, యీ పాత్రం కూడా.

విజయనగరం తమ సాహితీ విజయాల నగరం కాగా యీ భారతిలో వీలున్న కోటల్లా విజయనగర ప్రాశస్త్యాన్ని ఉటంకిస్తూ శారదార్చన చేశారు. శ్రీరామంగారు.

మొత్తం పన్నెండు వ్యాసాల్లో వివిధ భాషా సాహిత్య వ్యాకరణాలపై శ్రీరామంగారికి గల అధికారం, ఔదార్యం, వ్యక్తమౌతాయి. ఆత్మతత్వ వివేచనలో పారశ్యం స్పష్టమౌతుంది. బోధన ఒక వ్యసనంగాగల శ్రీరామంగారు సరస్వతీ సేవ కంకితమై కృష్ణాపత్రిక, సమాలోచన ఆంధ్రప్రభ, త్రిలింగ, సాచివెంట కవితా సమితి రజతోత్సవ సంచిక, కౌముదీపరిషత్తు రజతోత్సవ సంచికల్లో వెలుగులీనటమే కాక ఆకాశవాణిలో ధ్వనించారు. దూరదర్శన్‌లో దర్శనమిచ్చారు. 'ఇందుగల రందు లేరా' అన్నట్లు కవిసమ్మేళనాల్లో, అవధానాల్లో, సాహిత్యసభల్లో అన్నింటా భాసించారు.

ముద్రారాక్షసుల్ని వెతగ్గా దొరికాడండోయ్, ఒక్కడే. అరవై అయిదో పేజీలో తొరుదత్తు సమాధిలో భారతీ కాయం లో 'క' మిస్సింగయినా సమాధిలో ఉండిపోలేదు కాబట్టి కనిపించదు లేండి.

ఆది శంకరుల సూక్తి ప్రకారం నహి నహి రక్షతి అన్నట్లు వ్యాకరణ చర్చ చేసి చేసి చివరగా దాగుడుమూతల్లో ఎందెందు వెదకి జూచిన అందందే గల వానిని పట్టుకొన్న ఆస్తిక పుంగవులు శ్రీరామంగారు.

అట్టులతో అష్టోత్తర శతపత్ర సుమ సుందరిలా సింగారించుకొన్న యీ శ్రీ సాహిత్య భారతి అక్షరామృత వర్షిణిగా భాసించింది.

అయితే యీ కృతి కన్యక కృతిపతి శ్రీరామంకీ కృతిభర్త వెతకాల్సినపని లేకుండా పోయింది. జన్మజన్మల పుణ్యాల రాశి ఔదార్య గుణ వారాశి,

...మహాప్రోడి, శ్రీ బొబ్బాదివారు పైడికి భాశై పైడిని మించిన యీ కన్నెను కోరి వరించారు. శ్రీ పైడిరాజా దీనజనబంధువు! కళాబంధువు, దయాసింధువు! విశాలాంధ్ర కళా పాలిటికల్పతరువు! శరశ్చంద్రుల పాలిటి కల్పటావు! వితరణ వీరి యేమిటి! ఎద పిరివిరి! మహా విష్ణువు కన్నబిడ్డ కడానికాక మరేమౌతారు? సహభాగిని శ్రీమతి సూర్యకాంతి యీ అపరరంజికి సెత్తావి. వరదుడు, సాధుభక్తజనవత్సలుండు, ఆర్త శరణ్యుడు అన్న పోతన్న చూపిన పదిలేసు స్వామిని మనం ఈవితరణ శీలిలో ప్రత్యక్షము చేసికొనగలము. అందుకే ఆ పోతన్నలా తమ యీ జామాతను మెచ్చుకొంటూ శ్రీరామంగారు మత్తకోకిలైపోయారు కబ్బపు ముత్తెము లందించారు. ఒక విషయము ఘంటాపథంగా చెప్ప వచ్చు. శ్రీ బొబ్బాదివారు ఇన్నాళ్ళూ చేసిన మంచిపను లొకయెత్తు ఈ కృతి పతిత్వము కరొకయెత్తు. మరి యీ విధముగా చిరంజీవియైన శ్రీ పైడిరాజా గారూ, కుడోస్.

అహోయికశకూ, అనంత విజ్ఞాననిధికీ, ఆత్మతత్త్వానికీ ఆటపట్టు ఈ అద్భుత గ్రంథరాజము. నిజాని కిది పుస్తకరూపిణీ వాణియే. సాహిత్యోపాసకులకూ, స్నాతకోత్తర స్థాయిపరిశోధనా పండితులకు ఉత్తమ గ్రంథంగా నిర్ణయించడానికి సర్వవిధాలా సర్వార్హతలూ సంతరించుకొన్న యీ మహాకృతము విశ్వవిద్యాలయాల్లో గుర్తింపబడి విద్యార్థిలోకానికి కొంగు బంగారమై విరాజిల్లుగాక! నడయాడే విజ్ఞాన సర్వస్వంగా చైతన్యప్రభల్ని వెద జల్లుచున్న శ్రీరామంగారు మూడం తప్పు ముదిమి లేని కాముదికే కాముది. వీరు యీ పన్నెండో బిడ్డను కని ద్వాదశ కళా ప్రపూర్ణులైనారు.

సామాన్యజీవితములో తాతలు పిల్లల్ని కనలేరు. మరి సాహిత్య జీవితములో తాతలైన కొద్దీ గట్టి బిడ్డల్ని కనగలరు. శ్రీరామంగారు సాహిత్యపరముగా నిత్య వసంత జయంత కంతులు. కళాప్రపూర్ణులైన విజయనగరము సంపత్కుటుంబ మిత్రుని వంటి మిత్రులు. ప్రభుత్వం కుటుంబ నియంత్రణ పాటించినవారికి బహుమతు లిస్తున్నది. కాని విలోమాను పాతంగా ఎంతమంది ఎక్కువ బిడ్డల్ని కంటే అంత మంది బహుమతు లిచ్చి సాహిత్యపు తాతల్ని ప్రోత్సహించాలి. శ్రీరామం గారు షోడశకళాప్రపూర్ణులు కావాలి.

అరశతాబ్దమునుండి సాహిత్యయజ్ఞము లో సమిధయై రూపాంతరము చెంది కవి తామృత వర్షఫలాలందిస్తున్న శ్రీరామం గారూ కవిత్వపు ముద్ద. సాహిత్యపు ముద్ద మందారం. ఎదవెన్న ముద్ద. వారి యీ పాత్రం కదిరూకలకే అత్యంతావటం కతిస్ఫూలోకము చేసికొన్న అదృష్టము. ఈ గ్రంథరాజానికి విమర్శనా గ్రంథము వ్రాసి మరో కళాప్రపూర్ణ కావచ్చు. అంత ఎత్తెదిగిన మనస్వీ, యశస్వీ, కవితా తపస్వీ శ్రీ రామంగారికి నిజజీవితము కష్టా లయము అయినా కాలొక చిన్మయా నందనిలయము. ఏవిషయాన్నైనా నిల బెట్టి సమాధానపర్చగల యీ కవి దిట్టను గట్టిగా నిలబెట్టడము మనసముష్టి బాధ్యత కదు స్వతంత్రుడైన కవికి స్వాతంత్ర్యము లేకపోతే కమ్మని సాహిత్యము కలకాలం కలకల లాడటము ఎలా? మెదడుకు మేత వెయ్యండి, ప్లీజ్!

—0—

ధూర్జటి చేసిన రాజదూషణ

—పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి, ఎం.ఏ., ఎం.ఫిల్.,

శ్లో॥ కావ్యం యశసేఽర్థకృతే
వ్యవహారవిదే శివేతరక్షతయే।
సద్యః పర నిర్వృతయే
కాంతాసమ్మిత తయోపదేశయుజే॥

'కావ్యం రచయితకు సత్కీర్తిని, అర్థ లాభాన్ని, పాఠకులకు వ్యవహార జ్ఞానం, అశుభాలనుండి రక్షణ, సద్యఃపరనిర్వృతిని కలిగిస్తూ కాంతాసమ్మితమైన ఉప దేశం చేస్తుం' దని కావ్య ప్రకాశకర్త మమ్మటాచార్యుల వారి అభిప్రాయం. కవిత, వనిత, లత-ఈ మూడూ ఆశ్రయ రహితంగా అభివృద్ధి చెందలేవనే విష యం సత్యదూరం కాదు. (నిరాశ్రయా నశోభంతే, కవితా వనితా లతా)

ఏ కవికైనా తన కావ్యం వలన అర్థ లాభం కలగాలంటే, రాజాశ్రయం, లేదా ధనాధిపుల ఆదరణ తప్పని సరిగా వుండాలి. ఈ కారణంగానే కవుల నేకులం బమ్మెర పోతన వంటివారు మినహా రాజా శ్రయంతో జీవిస్తూ, రాజాభిమతాని కను గుణంగా రచనలు చేస్తూ కాలం గడిపారు. ఇటువంటి సందర్భాలలో తమ కాశ్రయ దాతలైన వ్యక్తులను కృతజ్ఞతతో స్తుతిం చటం కవి బాధ్యత. అది వారి కనీస ధర్మంకూడా. ఐతే, కొందరు కవులు దీని కపవాదంగా కన్పిస్తున్నారు. సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలవారి చేత.

స్తుతమతియైన యాంధ్ర కవి
ధూర్జటి పల్కుల కేలగల్గె నీ
యతులిత మాధురీ మహిమ? —

అంటూ కైవార మందుకొన్న ధూర్జటి వారిలో ఒకడు.

ధూర్జటి పరమ శివభక్తుడు. భవపరాఙ్ముఖుడు, అతడికి రాయలవారిపట్ల రాయలవారి కవుల పట్ల, అభిమానాదరాలు సంపూర్ణంగా వున్నై, ఐనప్పటికీ ధూర్జటి తన శ్రీకాళహస్తి మాహాత్మ్యంలోనూ, శ్రీకాళహస్తీశ్వర శతకంలోనూ రాజదూషణ చేశాడు. ఆ చేసిన విధానాన్ని ఈ వ్యాసంలో పరామర్శిద్దాం!

నారాయణవన పట్టణాన్ని యాదవరాజు పరిపాలిస్తున్నాడు. అతడి వద్ద పని చేస్తున్న ఒక దాసి తన విధి నిర్వహణలో చిన్న పొరపాటు చేసింది. దానికి కోపించిన రాజు ఆమెకు శిరోముండనం చేయించాడు. ఈ సందర్భంలో ధూర్జటి '- ఒక తప్పును గావరుగా నృపాలకుల్' అంటూ రాజుల కఠిన ప్రవృత్తిని, 'దండంబు పరుసదనాన్ని' నిరసించాడు. (శ్రీకాళహస్తి మాహాత్మ్యం, 1-48).

'నా విష్ణుః పృథివీపతిః' 'తనలో భగవదంశ లేనివాడు భూపాలుడు కాలేడు. అని మన పూర్వీకులు రాజజన్మను శ్లాఘించారు. కానీ, ధూర్జటి రాజుల్ని అధములన్నాడు, చండాలురన్నాడు, కీటకాలన్నాడు, 'భవదుఃఖంబులు రాజకీటముల నేఁ బ్రార్థించినన్ బాయునే!' (44) అని విశ్వసించుకొని ఆ శ్రీకాళహస్తీశ్వరునితో

నీ పంచం బడియుండఁగా గలిగినన్
భిక్షాన్నమే, చాలు, ని
క్షేపంబబ్బిన, రాజకీటముల నే
సేవింపగా నోప ... (21) నన్నాడు,

రాజవర్గంలోనూ, వారి సేవలోను, వారిచ్చే బహుమానాలలోనూ వున్న అవలక్షణాలని, నైచ్యాన్ని గురించి ధూర్జటి ఒక నిర్దిష్టమైన అభిప్రాయాన్ని ఏర్పఱుచుకొన్నాడు.

రాజుల్ మత్తులు, వారి సేవ నరక
ప్రాయంబు, వారిచ్చు నం
భోజాక్షీ చతురంత యాన తురగీ
భూషాదు లాత్మవ్యథా
బీజంబుల్, తద పేక్ష చాలుఁ బరితృ
ప్తింబొందితిన్, జ్ఞానల
క్ష్మీ జాగ్రత్పరిణామ మిమ్ము దయతో
శ్రీకాళహస్తీశ్వరా! (18)

రాజాస్థానాలలో రాజ సందర్శనం కోసం పండితులు పడే అగచాట్లను, ఆ రాజులు వారిని చిన్న చూపు చూచే విధానాన్ని ధూర్జటి కండ్లకు కట్టినట్లుగా, ఒక ఆర్తితో చిత్రించాడు.

'క్షితినాథోత్తమ! సత్కవీశ్వరుఁడు వ
చ్చెన్ మిమ్ములం జూడఁగా
'నతఁడేమేటి కవిత్వవైఖరిని?' స
ద్యః కావ్య నిర్మాత, త
త్ప్రతిభల్ మంచివి తిట్టు పద్యములు చె
ప్పుండాతఁ' డైనన్ మముం
గ్రితమేచూచెను బొమ్మటందు రథముల్
శ్రీకాళహస్తీశ్వరా! (118)

రాజా రాక్షస రూపేణ
వ్యాఘ్ర రూపేణ మంత్రిణః।
సేవకాశ్చ శ్వరూపేణ
యథా రాజా తథా ప్రజా॥

అన్నట్లుగా, అటువంటి రాజుల వద్ద పని చేస్తున్న కంచుకి మొదలైన ఉద్యోగులు గూడ వారికి, అనుగుణంగానే సత్కవుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తుంటారు.

ద్వారద్వారములందుఁ గంచుకి జన
వ్రాతంబు దండంబులన్
దోరంతస్థలి బగ్గనం బొడుచుచున్
దుర్భాషలాడన్ మఱిన్
వారిం బ్రార్థన చేసి రాజులకు నే
వ శ్రేయాగాఁ గోర ల
క్ష్మీగ్రాహ్యంబును గోరి నీ పరిజనుల్
శ్రీకాళహస్తీశ్వరా! (81)

ఇటువంటి నీచోపేత కవులను, దుర్మార్గులైన రాజుల్ని సృష్టించినందుకు బ్రహ్మను నిందించాడు ధూర్జటి.

వేధం దిట్టఁగ రాదు గాని, భువిలో
విద్వాంసులం జేయనే
లా? ధీచాతురిఁ జేసి చేసిన సులా
మా పాటనే పోక తు
చ్ఛాధారాదుల్ కలిగింపనేల? యది కృ
త్యంబైన, దుర్మార్గులన్
ఛీ ధాత్రీశులఁ జేయ నేటి కకటా!
శ్రీకాళహస్తీశ్వరా! (88)

ఈ విధంగా రాజుల పంచను చేరి, నానా అవమానాలు ననుభవించే బదులు, హాయిగా అడవులకు వెళ్ళి, కందమూలాలు తిని బ్రతకటం మేలు గదా! అన్నాడు ధూర్జటి.

లేవో కానలఁ గందమూల ఫలముల్
లేవో గుహల్? తోయముల్?
లేవో యేఱులఁ బల్లవాస్తరణముల్?
లేవో సదా యాత్మలో
లేవో నీవు? విరక్తులన్ మనుప జా
లింబొంది భూపాలురన్
సేవల్ సేయఁగ పోదు రేలొకో! జనుల్
శ్రీకాళహస్తీశ్వరా! (46)

ఈ పద్యాన్ని చదువుతుంటే పోతన కుమారుడు మల్లన చెప్పిన.

బాలరసాలసాల నవపల్లవ కోమల
కావ్య కన్యకన్
గూళల కిచ్చి, యప్పడుపు
కూడు భుజించుట కంటె సత్కవుల్
హాలికులైన నేమి? గహ
నాంతర సీమల కందమూల కౌ
ద్దాలికులైన నేమి? నిజ
దారసుతోదర పోషణార్థమై.

అనే చాటు పద్యం స్ఫురణకు వస్తుంది.

ఈ విధంగా రాజనింద చేసిన ధూర్జటి అంతటితో ఊరుకోకుండా, 'రాజా [illegible] ప్రఖ్యాతినందిన చంద్రాదులు [illegible]

దుఃఖాల పాలైనా రని చమత్కరించి, అధికారలబ్ధం ఎంత హీనమైనదో, అవమానకరమైనదో వివరించాడు. జన్మజన్మాలకూ కూడా ఆ రాజపదవి గాని, ఆ రాజశబ్దం గాని, ప్రసాదించవద్దని తన ఇష్టదైవాన్ని వేడుకొన్నాడు.

రాజైదుష్కృతిఁ జెందెఁ జందురుఁడు రా
 రాజైకుమారుండు దృ
గ్రాజీవంబునఁ గాంచె దుఃఖము, కురు
 క్ష్మాపాలుఁ డామాటనే
యాజింగూలె సమస్త బంధువులతో,
 నా రాజశబ్దంబు ఛీ!
ఛీ! జన్మాంతరమందు నొల్లను జుమీ!
 శ్రీ కాళహస్తీశ్వరా! (21)

సాధారణంగా కవులు తమమనోగతాభిప్రాయాలను కథాగతమైన పాత్రల ద్వారా బహిర్గతం చేస్తుంటారు. రాజనింద చేయదలంచుకొన్న కవి ఒక దుష్టరాజు పాత్రను సృష్టించి, మరొక శిష్టపాత్ర ద్వారా రాజనింద చేయిస్తాడు. ఈ పద్ధతి ఇతివృత్తమాత్రమున్న ప్రబంధాదులలో కుదురుతుంది గాని, అది లేని ముక్తకమైన శతకాలలో సాధ్యం కాదు. అందుచేతనే ధూర్జటి స్వయంగా కవిస్థానంలోనే నిలబడి, శ్రీకాళహస్తి మాహాత్మ్యంలో దాని పాత్ర లేదా మరొకపాత్ర ముఖంగా అవకాశమున్నప్పటికీ, స్వయంగా రాజనింద చేశాడనే విషయాన్ని మనం గమనించాలి.

తన ఆస్థానంలో, తనప్రాపున జీవికను కొనసాగిస్తూ తనను కాకపోయినప్పటికీ, తనకు సజాతీయులైన రాజులను దూషించిన ధూర్జటి కెంతమాత్రమూ అపకారం తలపెట్టకుండా, రాయలు అతడిని అనేక విధాలుగా సంభావించాడు. ధూర్జటి చేసిన రాజదూషణ అతడి కవితా హృదయంలోని నిజాయితీకీ, అతడిని అభిమానించి గౌరవించటం శ్రీకృష్ణదేవరాయలవారి సహృదయతకు నిదర్శనాలు.

—0—

వేముగంటి సాహితీ సమాలోచన!

—వ్యాఖ్యాత ముదిగొండ ఈశ్వర చరణ్

'కవికోకిల - విద్వత్కవి' వేముగంటి నరసింహాచార్యుల తొలికవిత 1947 ప్రాంతంలో 'మీజాన్' పత్రికలో ప్రచురించబడ్డది. ఆనాటినుండి ఈనాటివరకు ఆయనకలం విశ్రాంతి ఎరుగక నిరంతరం వాగ్దేవికి నిత్య నూతన సుమధుర పరిమళభరిత కావ్య కుసుమాలతో సమారాధన జరుపుతూనే ఉన్నది. ఆయన సుమారుగా 80 కృతులు ప్రచురించాడు. వాటిల్లో ఎక్కువభాగం పద్యకృతులు, ఐనా గేయ కవితలు - వచనకవితలు - మినీ కవితలు ఉదాహరణ కావ్యాలు-సాహిత్యవిమర్శ వ్యాసాలు - ఇత్యాదిగా ఆయన కలం వెలువరించింది. 1988 నాటికి ఆయన కవితాలతాంగి 40 సంవత్సరాల ప్రౌఢ. అయినా సహృదయహృదయాలను రంజింపచేస్తున్న నిత్య యౌవన. ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకొని తేది 17 జనవరి 1988 ఆదివారంనాడు స్థానిక బాలికల కళాశాలలో సిద్ధిపేట సాహితీ మిత్రులు 'వేముగంటి సాహితీ సమాలోచన' ఏర్పాటు చేశారు. ఉదయం సాయంత్రం రెండు పూటలా జరిగిన ఈ సమాలోచన కార్యక్రమాలలో పదిమంది వక్తలు వేముగంటి వారి కృతులను గూర్చి సమీక్షా వ్యాసాలను సమర్పించారు.

ఉదయం సమాలోచనకు సాహితీ ప్రియుడు సిద్ధిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఏ.రామరాజు అధ్యక్షత వహించగా, సిద్ధిపేట పురపాలకసంఘం అధ్యక్షులు శ్రీ సొప్పదండి హరిశ్చంద్ర ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రసిద్ధచిత్రకళావేత్త శ్రీ క. రాజయ్య జ్యోతిని వెలిగించి సభలను ప్రారంభించారు.

'నే నెరిగిన సాహితీమూర్తి-శ్రీ వేముగంటి' అనే వ్యాసంలో శ్రీ కనపర్తి రామచంద్రాచారి శ్రీ వేముగంటి సంప్రదాయ బద్ధరచనా చతురుడని, తన విద్యను, విజ్ఞానాన్ని పదిమందితో పంచుకునే సౌహార్దశీలియని, ఎందరో యువకవులకు కవిత్వ తత్వమర్మాలను వివరించి నిలబెట్టిన వాడని అభివర్ణించారు.

వేముగంటివారి శ్రీవేంకటేశ్వర - శ్రీ గణేశోదాహరణములను గూర్చి ప్రసంగిస్తూ శ్రీ దాశరథుల బాలయ్య తెలుగులో ఉదాహరణ కావ్యముల ప్రత్యేకతను వివరిస్తూ వేముగంటి భావగాంభీర్యాన్ని, భాషాసౌందర్యాన్ని, భక్తి మాధుర్యాన్ని ప్రస్తుతించారు.

దేశ స్వాతంత్ర్య పరిరక్షణలో పాక్ సైనికుల తుపాకి గుండ్లను పూలచెండ్లుగా గుండెలకు హత్తుకొని లాహోర్ వరకు తరిమికొట్టిన భారత జవానుల శౌర్యాన్ని ధైర్యాన్ని కీర్తించిన 'వీరపూజ' కావ్యంలో శ్రీ వేముగంటి వీరరస పోషణను సోదాహరణంగా వివరించారు శ్రీ ఐతా చంద్రయ్య.

'శ్రీ వివేక విజయం' కావ్యంలో భారతజననిని మేల్కొలిపి భారతీయతను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసిన వివేకానందుల చరిత్రను సులభ సుందరంగా, మధుర మనోహరంగా వర్ణించిన

తీరును చూపారు శ్రీ విహారి శ్రీ కాంత శర్మ.

1968 లో ప్రచురింపబడి స్వర్ణాబ్ది ఉత్సవం జరుపుకుంటున్న 'మణికంకణి' రూపంలో చిన్నదైనా గుణంలో మిన్న యని, తలచినంత 'తనువు పులకించి పోవడము, ఘటించు - నగరుచుటోడి జాతి జేనియలు నింపుకొన్న మణి కంకణి విద్యాలయాలు కళాశాలం కలదనా' అని అభిప్రాయని అభివర్ణించారు శ్రీ ఘంటేపల్లి కుమార రాజా.

రెండవ సమావేశానికి డా. స్వర్ణ వేంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ ఎస్. వెంకటరావుగారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

వేముగంటివారి 'ఆంధ్ర విష్ణువు'ను గూర్చి శ్రీ వ. చ. వేదాంతాచార్యులు, 'భక్త రామదాసు'ను గూర్చి శ్రీ మాదిగొండ విశ్వేశ్వర చరణ్, 'శ్రీ బాసర సరస్వతీ వైభవం' గూర్చి శ్రీ అష్టకాల రామ్మోహన్, 'గేయకృతు'లను గూర్చి శ్రీ కె. అంజయ్య సోదాహరణ ప్రసంగాలు చేశారు. 'వ్యాసకలాపము'ను శ్రీ నందిని సిధారెడ్డి పరిచయం చేశారు.

శ్రీ కె. అంజయ్య, శ్రీ సిధారెడ్డిగారలు ఆధునిక కవితా విప్లవాలను, సామాజిక స్పృహను ఆధారం చేసుకొని వేముగంటి నిరంతర రచనాశీలి యని, యువకులు ఆయన కృషిని ఆదర్శం చేసుకోవాలని మెచ్చుకుంటూనే ఆయన కృతులు నేటి అభ్యుదయ దృక్పథంతో పరిశీలించి నప్పుడు వాటి స్థానాన్ని, ఉపయోగాన్ని నిర్ణయించడం కష్టమని విమర్శించారు. ముఖ్యంగా శ్రీ సిధారెడ్డి ఆయన సాహిత్య విమర్శా వ్యాసాలు ప్రాథమిక స్థాయిని దాటి లేదన్నారు.

సభా సంయోజకులు శ్రీ మాదిగొండ విశ్వేశ్వరచరణ్ పై ఇరువురు వ్యాసకర్తల ప్రస్తావిస్తూ వారి అభిప్రాయాలు ప్రత్యుత్తరం ఖండించ దగినవిగా ఉన్నా యని, అయినా ఇది చర్చావేదిక కాదు కాబట్టి అందుకు అవకాశం లేదని ఉద్ఘాటించారు. ఇందుకు ప్రత్యేకంగా ఒక సభను ఏర్పాటు చేస్తామన్నారు.

'వ్యాస కలాపము' ఆవిష్కర్త ముఖ్య అతిథి శ్రీ ఎస్. వెంకటరావుగారు వ్యాసాలు రచయిత పరిశీలనా దృష్టిని, విశ్లేషణా శక్తిని నిరూపిస్తున్నాయని ప్రశంసించారు.

సభాధ్యక్షులు శ్రీ స్వర్ణ వెంకటేశ్వర రావుగారు వేముగంటిగారి రచనలన్నీ సత్య - ధర్మ బద్ధమైన జాతీయతను ప్రబోధిస్తున్నాయని జాతీయ భావాలతో నిండిన నేటి సమాజంలో శ్రీ వేముగంటి వంటి కవుల అవసరం చాలా ఉన్నదని అభిభాషించారు.

సభకు సమాపనం పలుకుతూ శ్రీ కె. వర్మారెడ్డి వక్తల అభిప్రాయాలను సమీకరించి, ఇలాంటి సమాలోచనా కార్యక్రమాలను విరివిగా నిర్వహించి నేటి యువకులలో అధ్యయనాసక్తిని పెంపొందించాలన్నారు.

ఈ సమావేశాలను సర్వశ్రీ పి. వి. బ్రహ్మయ్యన్, వి. రాధాకిషన్, పరిపల్లి వేంకటేశ్వరరెడ్డి, కె. విధుమౌళి గారలు నిర్వహించారు.

...—...

జిలిబిలి పలుకుల వెలది - కైసరుల కైమోడ్పులు

శ్రీ యార్లగడ్డ శశిభూషణకుమార్
— శ్రీ అయ్యగారి నరసింహమూర్తి

సః అవిద్యలందను తల్లి సరస్వతిగనుక విద్యారంభంలో విద్యార్థులు, కావ్యరచనారంభంలో కవులు చదువులతల్లికి జోత లిడుట సర్వకాలాల్లో సర్వత్రా జరుగుచున్నది. దీనితోపాటు శాస్త్రోక్తంగా షోడశోపచారాలతోను, అష్టోత్తరాది నామ జాలతోను పూజించు రీతియు కనబడుచున్నది 'మూలానక్షత్రమున సరస్వతిని ఆవాహనచేసి శ్రవణానక్షత్రమున ఉద్వాసన చేయవలెనని శాస్త్రాలు చెప్పుచున్నవి. వేదాధ్యయనమునకు ఉపనిషత్పఠనమునకు ముందు చదివే 'ఓం సహనా వవతు, సహనౌ భునక్తు, సహ వీర్యం కరవావహై, తేజస్వినావధీతమస్తు, మావిద్విషావహై ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః' (గురుశిష్యులగు మా యిరువురను ఈ అధ్యయనము కాపాడుగాక! మా యిరువురను సుఖానుభవింపచేయుగాక! మేమిరువురము శక్తిని పొందుదుముగాక! తేజోవంతులమును మాకు బ్రహ్మవిద్య అవగతమగుగాక! మాలో మాకు ద్వేషములు కలుగకుండుగాక!) ఈ శాంతి పాఠము సరస్వతి నుద్దేశించి చెప్పబడినదియే. ఇది ప్రాక్ ప్రాంతీయులకు చెందిన విషయము. ఇక పాశ్చాత్య ప్రతీచీ సంస్కృతికి నెలవు అయిన గ్రీక్, లాటిన్ సాహిత్యములలో సరస్వతిని మినర్వా, మ్యూజ్ మొదలైన రూపములలో కొనియాడుట కానవచ్చు.

తెలుగుసాహిత్యములో కొందఱు కవు లార్చిన సరస్వతీ స్తుతులను పరిశీలించుట ప్రస్తుత విషయము.

మేలిమి మంచుకొండ మన
  మింటగఁ జాలిన యంచ నెక్కి వా
క్కేళి ఘటించి వచ్చు చదు
  రాస్య మెదుర్కొని నవ్వుదేరగా
వాలిక పోఁగకన్నుల ని
  వాళి యొనర్చి మోదంబు గూర్చు వి
ద్యాలయవాణి శబ్దము
  లర్థములన్ ఘటియింపు మాకిఁకన్.'

రమణీయమూ, రసభావ పరిపూర్ణమూ అగు ఈ వాగ్దేవీ ప్రార్థనము మొల్లరామాయణములోనిది. ఈ సరస్వతి జ్ఞానస్వరూపిణి. కావ్యాంగములైన శబ్దార్థములు వాగ్దేవతాధీనములుగనే యుండును. ఆమె (ఈ) కృపగలిగిన చాలును. అనాయాసముగ మంజులములు, మధురార్థ ప్రతిపాదకములైన భావనలు శబ్దములు పరంపరగా లభించును.

శరన్నవరాత్రులందు పూజించు నమ్మవారిని మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అను పేర్లతో పిలుతురు.

పై చెప్పిన పద్యమున పతిధర్మవ్యక్తీకరణమే కవయిత్రి ప్రధానోద్దేశమైయుండును. పతిపతము మానసాంకురములగు వక్షోజ ముత్యాలే గ్రహింపుము దివ్యాంబరుడు. గ్రహానిర్వహణమునకై వచ్చిన పదార్థములు చయముచే కవనరమున ధన సంపన్నమై అటునట సంచరించుచు చరిత్ర మించు పతి యుంటే కరుణించు తెలిసి ఇంటనుండు నిల్లాలు చిందులు త్రొక్కుచు కన్నులున్న మనకే ఆస్యమున హాసమునాస్యముచేయగా వాలికపోఁగ కన్నుల నివాళి నర్పించి మగనికి మోదంబు గూర్పుట ఉత్తమ సతులకు ఉత్తమ ధర్మము.

వాల్మీకి తనకావ్యమున ఇచ్చిన నాము స్థేయములలోఁకీ చారిత్ర మనున దొకటి. అప్పుడు కావ్యమునకు నాయిక సీత యగును

చున్నది. ఇదియొక విశేషము. భారత జాతి స్త్రీ కిచ్చిన స్థాన మున్నతమైన దనుట కిది యొక నిదర్శనము.

కౌసల్యా సుతుడైన శ్రీరామచంద్రుడు తైకేయి కోరిక ననుసరించి అడవుల కేగ నుంకించినపుడు చంద్రు ననుసరించు చంద్రికవలె పాతివ్రత్యమునకు జాడలైన అడవుల కేగినది సీత. వీరపురమున అనుసరించినవాడు ధరణాంగుడు, శేషుని అవతారమూర్తి యైనవాడు లక్ష్మణుడు, సుమిత్రానందనుడు.

దినదినము కంతమూలాదుల సంపాదనకు, అందుకు ఆశ్రమవాసుల యోగక్షేమ విచారణార్థము రామలక్ష్మణులు వీరపురుష వనసంచార మొనర్చి తిరిగి వచ్చు వేళకు సాదరముగ నెదురేగి చిరునగవులు మోముతో పాదములను గూర్చు పతివ్రతాతిలక మగు భూజాత పాదముల మానసముల మెరుపుతీగవలె పొడకట్టక పోదు.

మొల్ల రామాయణములోని సరస్వతి ప్రార్థనలో నీతిగోచరించునట్లుగనే కందుకూరి రుద్రకవి రచించిన నిరంకుశోపాఖ్యానములోని సరస్వతీస్తుతిలో బలిభద్ర, భాషాభిమానం కామకేళీలా విలాసము సుందరముగ వర్ణింపబడినది.

చెక్కుటన త్రివల్లరి స్పృ
  శింపగఁ బూని మనోజకేళి వా
యక్కరఁ దీర్పఁ జేయుచును
  నక్షరపు క్తిలిఖింపగాతడ
వ్యక్తస్ఫూర్తి నైతవంబు వ్రాత
  యంబున నారసిఁ బ్రాణనాథుతో
నొక్కసిపాళినవ్వు నగ
  లాత్రిగ నవ్వెడు వాణిఁ గొల్చెదన్.

జలజోద్భవుడు సతిబుగ్గలపై మకరికాత్రివల్లని వ్రాయ తలపోసినాడు. కాని యాతడట్లు చేయక భావజకేళి నాయకత్వము తీర్చు చేయుచు అక్షరమాలికను అంకినిరేక చెక్కిలిపై వ్రాసినాడు. స్త్రీలు ప్రకృతి సహజముగ జాణలు. అందున ఈమె సరస్వతి. ఈమె గోచరము గాని, గోప్యమవియును తెల్లుండును. కావున భర్త అకార్యము చేసినను కార్యమందలి మర్మము తెరిగిన వాణి ఒకపిసాళినవ్వు నవ్వినది.

ఈ శాస్త్రీయ పురుషార్థవర్ణనములు కనికొందరు ఏవగింతురు కావచ్చును. కవి తన కావ్యనాయకుడైన నిరంకుశుని విచ్చలవిడి తన మేను స్థాయికి చేరుకోవలెనోపునది సూచించుటకే యిట్టి వర్ణనచేసి నాడనుట సమంజసముగా నుండును. ప్రతిభావిభాసితులైన కవుల రచనలలో అనేకార్థములు గోచరించుట సాధారణముగదా!

ఏ సతిలావులేక నరు
  లిద్వరు నోరు మెదల్ప లేరు వ
ద్యాసన వాసుదేవ నిట
  లాక్షులు లోనగ నాత్రివిష్టపా
వాసులు పుట్టుఁ బేరుఁ జెలం
  గంబును నేకి దావ రట్టి వా
ణీసతి మన్మనోబ్జమున
  నిల్చి విశేషవరంబు లీవుతన్'

సాహితీజగతిలో కథలకొక ప్రత్యేక స్థానం ఉంది. ఆ కథాసాహిత్యసీమలో అనంతామాత్యునకు గల స్థానం అసామాన్యమైనది. ఇతడు చెప్పు ప్రతినియము నాటిగా నుండదు మేగాక పఠితల మనసుల నాకర్షించి అలరింపఁజేసుంది. ఇతని కవిత్వ మెన్నతోఁ బెట్టినది. పది మంది నడచిన దారిని నడచియు తన ప్రత్యేకతను నిలుపుకొనుట యితనికొక ప్రత్యేకత.

ఇతని కావ్యం భోజరాజీయము. అందులోనిదే పైపద్యం. ఈపద్యంలో సాధారణంగా కవులు సరస్వతీదేవి స్తవద్వ

యంగా భావించే సంగీతసాహిత్యాత్మక రూపమునగాని, దేవతాత్మనుగాని, తదితరమైన లావణ్యాదివర్ణనముగాని చేయక కేవలము పలుకుల పెలది పలుకుల కలిమి బలిమి రొట్టిదో బుకావుగా నిరదీకరించినాడు.

నరసంబంధమైన, సురసంబంధమైన అంశములను గూర్చి చెప్పదలచిన వాడీ కవి. పుడమిని నరుడెవ్వడైనగాని వాణీ వరప్రసాదము లేనిదే నోరుకదల్ప లేడు. పెదవుల్ప లేడు. ఒకవేళ మాటాడ నేర్చినవారైనను చతురముగ మాటాడ నేరరు. లోకమున నీ గుణములు సర్వే సర్వత్ర మనకు కనబడును. చదువులైనా, పదవులైనా కొందరు ఒకానొక వాసనా విశేషముచే సాధింతురు. అయినను వారిలో మెచ్చుటగా మాడుమాటలైన పలుక నేర్చినవారు చాలతక్కువ.

ఈమె కరుణాకటాక్షము చేతనే కదా క్రౌంచద్వంద్వవియోగ సందర్శన జనితశోక సంతప్తుడైన వాల్మీకి నోటినుండి ఒక్కుమ్మడిగా 'మానిషాద...' అను శ్లోకము బహిర్గతమైనది. ఈ విషయమునే ఆనందవర్ధనుడు 'ఆదికవేః పురా క్రౌంచ ద్వంద్వవియోగోత్థః శోకః శ్లోకత్వ మాగతః' అని చెప్పినాడు. ద్వ్యక్షరా: ఛందసా వాక్ ఆమోఘ స్త్రి' అను అభియుక్తోక్తి సామాన్యమైనది కాదు.

సాహిత్యాధ్యయనము చేసియు కొందరు కవిత్వము చెప్ప నేరరు. దానికి హేతువు దానికి మూలకందమైన ప్రతిభావిశేషం వారిలో కొరవడడమే.

ఇంక కొందరు చదువుసంధ్యలు లేక న్నను లౌకిక వ్యవహార నిర్వహణలో నతుర కలిగియుందురు. కాని విద్యాసంబంధి విషయములలో వారికి ప్రవేశమే చేయగలంతటి అవకాశ ముండదు. ఈ సారస్వత సామర్థ్యములు రెండు వ్యక్తుల పూర్వజన్మసుకృత దుష్కృతముల పరిపాక ఫలమేకాని అన్యముగాదు.

ఈ స్థితి కేవలము నరులకు మాత్రమే పరిమితము కాదు. సురల విషయమైనను నింతయే.

సరసిజభవుడు, సరసిజనాభుడు, ముక్కంటి వేలుపు మొదలగు త్రిమూర్త్యాదులు కూడ తమపుట్టుకల మంచిచెడ్డలుగాని, పేరు పెంపులుగాని చెలువములు గాని, గొప్పముగా నుంచలేరు. సహస్రాక్షుడయిన దేవేంద్రునికిధ జగమెరిగినదే.

చాటుమాటులు లేక సకల విషయముల నెరుగగల వాగ్దేవి తన ముఖపద్మమున నిలిచి, విశేషవరముల నీయవలె నని కవి కోరిక. తానునడువు ప్రతీకత కవితాసరస్వతి అనుగ్రహముచేత నే రమణీయాకృతిలో నిలిచి వెలుగొంది నలువురకు అపూర్వమును, ఆహ్లాదమును, ఆమోదమును కలుగజేయు నన్నెడి దృఢవిశ్వాసం కలవాడు. విశ్వాస విశేష మెట్టిదియో కాని అది ఫలించినది.

నేడు మనకు హితము, సన్నిహితము నగు ఆంగ్లసాహిత్యములో మహాకవిగా ప్రసిద్ధిపడసిన మిల్టన్ మహాకవియందు తాను రచించిన '*Paradise Lost*' అను కావ్యంలో మ్యూజ్ (*Muse*)ను ఈ రీతిగ ప్రార్థించినాడు.

·What is in me is dark·
illumine what is low raise
and support
That, to the night of this
great Arguement.
I may assert, Eternal providence
And justify the ways of God
to men······

Heaven hides nothing from
thy view
nor the deep tract of hell."

'ఇందు మ్యూజ్ (*Muse*) (వాగ్దేవత) శక్తిసామర్థ్యాలు స్తుతీకరింపబడినవి. 17 వ శతాబ్దిలో మిల్టన్ వెలువరించిన భావాన్ని అనంతామాత్యుడు 15 వ శతాబ్దిలోనే లోకాని కందించినాడు.

భావలు వేరైనా భావమొక్కటే యనడానికి, *Great men think alike*' అనడానికి ఇట్టి ఉదాహరణలు ఉపలభ్యంగా ఉంటవి.

శారద చంద్ర చంద్రికల
చాయల మాయలఁ బెట్టి మైనికల్
సారస గర్భు మేన తర
జాజాలుగా తనమేన భక్తి వా
రిర విభాళవాల్లక ప
రిస్ఫురణం బిడ రాగతా త్రియా
శారద మస్మచ్చస్థితి ని
శారదయై వెలసిల్లుగావుతన్!

మహనీయమును కమనీయమునై తదుపరి చమత్కార సంశోభితమైన ఈ శ్లోకం శ్రీమాలుగు పోతయామాత్యులు రచించిన భాగవతములోనిది. పైపద్యము చదివిన వారికి కవిరాజశిఖామణి బిరుద విరాజితుండైన నన్నెచోడ కవి రచిత కుమార సంభవ కావ్యములో పరిచయమున్న రెండల నందలి

'అతనజాస్య హాస్తతల
జాయు దీప్తుల గూడి కచ్ఛపు
ప్పవలి మీద నిలుతను
జాముల రోచులు కప్పిరెప్పెసం
ధ్యావిరళోద్గత ప్రకటి
తాయత దీప్తులలోనఁ బొల్పుతా
రావలిమీద కర్పనల్పు
తాంశు కర ప్రకరాభిరామమై

[illegible]

STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT

'Samalochana' Natnional & Cultural fortnghtly, Rajahmundry
Form IV (See Rule 8)

1. Place of publication — Rajahmundry
2. Periodicity of publication : Every 1 St and 16th.
3. Printer's Name · Sri B. Sitharama Sastry
   Whether citizen of India ? · Indian
   (if foreighner state the country or origin)
   Address : 6-4-24. Innispeta, : Rajahmundry-1.
4. Publisher's name · Sri B. Sitharma Sastry.
   Whether citizen of India · India
   (if foreighner satate the country or origin)
   Address : 6-4-24, Innispeta, . Rajahmundry-1
5. Ebitor's Name : Sri B. Sitharama Sastry
   Whether citizen of India? : Indian
   (If foreighner state the country or origin)
   Address : 6-4-24, Innispeta, : Rajahmunbry-1
6. Name and address of individuals who own the news paper and Partners or shareholders holding more than one percent of the total capital. — Sri B. Sitharama Sastry 6-4-24, Innispeta, Rajahmundry-1

I, B. Sitharama Sastry, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date 16-3-1987. (Sd) B. Seitharama Sastry.
Publisher.

[illegible]

దీనకల్పద్రుమ శతకము - సమీక్ష

— రచన: పాలకోడేటి జగన్నాథరావు, ఎం.ఏ., బి.ఓ.ఎల్.

ధరలోనన్ శ్రుతి చింత బ్రాహ్మణుడు
  నంతశ్శ్రుతి సంహారతన్
బరగున్ క్షత్రియుడై పరార్జనకృషిన్
  వైశ్యుండు, సేవార్పణా
తురతన్ శూద్రుడు నామ భక్తుడిల
  చాతుర్వర్ణ్య ధర్మంబులీ
వరుసన్ దీర్చుదు నీకు టెంకమున దేవా!
  దీన కల్పద్రుమా!

'చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణ కర్మ విభాగశః' అన్న భగవద్గీతా వాక్యానికి ఇట్టి విశిష్టమైన సార్వజనీన సార్వకాలిక దృక్పథంతో సమన్వయించి చెప్పిన యీపద్యంవంటి పద్యం తెలుగు సాహిత్యంలో లేదనే మాట నాకు తెలిసినంతవరకు అత్యుక్తి కాదు. వర్ణవ్యవస్థ జన్మతః సిద్ధించేది కాదని గుణకర్మల విభేదం చేత వర్ణవ్యవస్థ యేర్పడిందని ఆధునిక సిద్ధాంతము. కాని ప్రతివ్యక్తి తానుచేయు గుణకర్మలవలన తానే వివిధదశలలో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర జాతుల వాడు నగుచున్నాడను విషయం చాతుర్వర్ణ్యవ్యవస్థకు కవి చెప్పిన వ్యాఖ్యానం అత్యంతాధునికమైనది.

ఇదే భావం ఏ విదేశీయుని కవిత్వంలో నైనా ఉంది అంటే ఓహో అని అనుకొంటాము. కాని ఒక సామాన్యమైన తెలుగుకవి వ్రాసిన దీనకల్పద్రుమశతకము లోనే దానిలోని దీపద్యమంటే ఆశ్చర్యపోతాము. కాని యిలాంటి యపూర్వ పద్యరత్నాలెన్నింటినో శ్రీ కేశిరాజు సీతారామయ్యగారు క్రీ.శ. 19[illegible] లో ఈ దీనకల్పద్రుమ శతకము ద్వారా మనకందించారు.

శ్రీ సీతారామయ్యగారు ఆంధ్రదేశ పుణ్యక్షేత్రాలలో మధురలలిత కళాభావాలకు స్ఫూర్తినిచ్చే పవిత్ర గోదావరీ పరివాహక ప్రాంతమైన మలికిపల్లి ప్రాప్యాయతాలూకా, ప.గో॥ జిల్లా గ్రామ నివాసి. ఈయన వృత్తిరీత్యా కరణమైనా ప్రవృత్తిరీత్యా వేదాంతి. కృషీవలుడు. ఈవిషయాన్ని సీతారామయ్యగారు శతకంలోనే

క్షితిభక్తుడు సేద్యగాని బోలెన్
  క్షేత్రంపు గాలుప్ప సం
గతభూసంబును భక్తిగా నరక ప్రు
  గ్గన్ దున్ని నీ సేవయన్
మితబీజంబులు చల్లిదాన నటు పెం
  తేమోక్ష మవ్వంట స
మ్మతి భోగించును హాయిగా దుదిమహా
  త్మా! దీన కల్పద్రుమా! 48

అని ప్రకటించుకొన్నారు. దీనకల్పద్రుమశతకము అర్వాచీనమైనదైనా ప్రాచీనమైన కాళహస్తీశ్వరశతకం, దాశరథి శతకము, రామరామ శతకము (తోట వేంకట నరసింహకవి) సదానంద యోగి శతకము, వేమనశతకము, మానసబోధశతకము (శాదేపల్లి నాగేశ్వరాయకవి) మొదలైన తాత్త్వికశతకాల సరసన పంక్తిలో కూర్చోదగిన భావపుష్టి గలదనుటకు శతకములోని ఏపద్యమైనా నిదర్శనమే. శతక మాధ్యాయిక చేరియున్నదనుటకు గహనమైన భక్తిజ్ఞానవైరాగ్య భావాలను మనస్సుకు హత్తేలా చెప్పడంలో కవి ప్రదర్శించిన ఉపమాన వస్తు నిరూపణ నిరుపమానంగా ఉండటమే ముఖ్యకారణము. కవి చూపిన ప్రతి ఉపమానము ఉపమేయ వస్తువుతో అన్ని విధాల భావైక్యము కల్గియుంటుంది. కవిగారి ఉపమాన నిరూపణ చాతుర్యానికి ఒకటి రెండు ఉదాహరణాలను చూస్తాము.

సర్వజగత్ సృష్టికి మాయాశక్తియే హేతువు. అది భగవంతుని నుండియే పుట్టుచున్నది.

ప్రకృతిం స్వామవష్టభ్య
  విసృజామి పునః పునః
భూతగ్రామ మిమం కృత్స్నం
  అవశం ప్రకృతేర్వశాత్ గీత 9-8 శ్లో

కాని ఆమాయాకర్మ జనిత ఫలము మాత్రము భగవంతుని అంటదట.

న చ మాం తాని కర్మాణి
  నిబధ్నంతి ధనంజయ
ఉదాసీనవదాసీనం
  అసక్తం తేషు కర్మసు గీత 9-9 శ్లో

ఇలా భగవద్గీత చెప్పిన విషయాలు వినటానికి ఆశాంత మధురంగా ఉంటుందే గాని నిజముగా మనస్సుకు హత్తుకోదు. శ్రీ సీతారామయ్యగారు కింది పద్యాన్ని ఉపమానముగా చూపుతూ గహనమైన యీ భగవన్మాయావాద సిద్ధాంతాన్ని ఎంత సుప్రసన్నం చేశారో చూడండి.

తనకా సీదకు గారణంబగుచు పెం
  తన్ వృత్తమద్దాని పెం
దుకు దానంతవెల్లమాడ్కి భువి పెం
  తో మాయచే నీవుడన్
జనియింపన్ దగదానివంటకయుల్
  చ్చల్ గ్రాలం దీవాయత
కుని నిస్సంగము సుస్మరింతు మదిపెం
  దుగా దీన కల్పద్రుమా - 11

సీత తనవలన చేపర్చడిలా అసీద అవస్తువుని మాత్రమంటదు. ఇది అందరకు అనుభవసిద్ధమే. దీన్ని భగవన్మాయావాదాని కన్వయింపచేసిన కవి ఉపమాన నిరూపణ నైపుణ్య మనన్యసాధ్యమనక తప్పదు.

కవిగారి యీ ఉపమాన నిరూపణకే మరొక్క ఉదాహరణను చూపుతాము.

'జాతస్యహి ధ్రువో మృత్యుః

'ప్రథమం యజ్ఞ స్వరూపో హ్య' అన్న గీతా వాక్యాన్ని విననివారుండరు. ప్రభువిమ్మ [illegible] చెప్పిన యీ గీతావాక్యానికి ఉప మానంగా వృషభాచలంలో జరిగే పండితకర ణాన్ని ఎంతరమ్యముగా అన్వయించి కవి విషయాన్ని సుబోధం చేసాడో చూడండి.

అల ప్రత్యంబు ఫలోన్ముఖంబగుడు పు
ష్పాలసధ్య ప్రాశకమున్
కలుగన్ గారణ మొందదాని దసర
న్యంబా ఫలోత్పత్తికిన్
జలమున్ బ్రాణులకట్టు చాటన వర
ప్రాభేదమా కొండని దా
గలుగన్ బోదసుదద్ధి విజయాశకం
బా! దీనకల్పద్రుమా – 17

'భగవదారాధన–నిర్గుణారాధన–సగుణా రాధన–అని రెండురకాలు 60 నిర్గుణారా ధనవలకో యోగులకు–మునులకు మాత్రమే ఆచరణసాధ్య మవుతుంది. సగుణారాధన [illegible] అందుబాటులో ఉండేవిషయం. హిందువులలో బహుదేవతారాధన యేర్ప డటానికి ఇది [illegible] ముఖ్యహేతువు. [illegible] పరమగా తీసికొన్న భ్రమ మన [illegible] చాలకుండ సగుణారాధనలే. అందుకనే శతకవాఙ్మయంలో [illegible] [illegible] స్తుతి కన్పిస్తుంది.

కాని యీదీన కల్పద్రుమ శతకంలో మాత్రం అలాంటి దశావతారస్తుతు లేమీ కనబడవు. కారణము శ్రీ సీతారామయ్య గారు నిర్గుణ బ్రహ్మోపాసకులు కావ డమే. [illegible] శతకానికి [illegible] వ్రాసిన సుప్రసిద్ధకవులు శ్రీ [illegible] శాస్త్రిగారే ప్రకటించారు. [illegible] యీశతకంలో [illegible] [illegible] – ప్రకృతి స్వరూపాంతర్గతమైన [illegible] మాత్రమే [illegible] చేసికొంది.

ధరణీ [illegible], వారి నిర్మలత [illegible]
[illegible] దేవుడున్ [illegible]

మరియాగాలిని [illegible] [illegible]
మంబందు నిత్యత్వమున్
బరిపూర్ణత్వము గాడ [illegible]
భావించి నీచైత్యమున్
[illegible] [illegible] మరియు [illegible]
శ్రీ! దీనకల్పద్రుమా–10

నీనిమంజాల సూర్యచంద్రగతులన్
నీ చెల్వునయ్యాముని
నీ నిండారెడి సద్గుణావళులన్
నీ రూపు సత్యంబునన్
నీ నానా రస రమ్యతన్ సుకవితన్
నీయీవి [illegible]
[illegible] నీదు సద్గుణమ్మతం
శ్రీ! దీప కల్పద్రుమా – 16

పంచభూతములయందు – సూర్యచం ద్రాదుల యందు భగవద్గుణము వర్ణింప బడిన యీపద్యాలు ఏమరక్షులైనా భగవ స్నుతిచేసుకోవడాని కుపయోగపడేపద్య రత్నాలే.

శ్రీ సీతారామయ్యగారు నిర్గుణబ్రహ్మో పాసకులు కావటముచేతనే వారిలో చక్కని–చిక్కని అద్వైతభావం రూపు దిద్దుకొంది. అందుచేతనే భగవత్ప్రాప్తి– భక్తి–కర్మ–జ్ఞానమార్గాల్లో ఏది గొప్పది అనే [illegible] వరమైన [illegible] వాదాల జోలికిపోలేదు. భగవత్ప్రాప్తికి రెండును ముఖ్యములే యంటారు. సీతారా మయ్యగారు.

[illegible] [illegible] [illegible] పో
గానున్న యాపాదర
[illegible] వృథయావిరాగ రహిత
జ్ఞానంబు తత్ జ్ఞానంబు, తత్ జ్ఞానవా
[illegible] విరాగ [illegible]
[illegible]
యనఘా! దీర్పలె రెండిటిన్ గృపను దే
వా! దీన కల్పద్రుమా–60

[illegible] [illegible] రెండ వది వ్యర్థమే. ఇది యధార్థము నవీభవ [illegible] జ్ఞానవైరాగ్య [illegible] [illegible] రెండవది లేకపోయినట్లైతే వ్యర్థమట. ఎంతసమం జసమైన ఉపమానం.

ఇట్టిజ్ఞానవైరాగ్యభావ సిద్ధులు కావటం చేతనే భగవద్గీతలో–

కామాత్మానః స్వర్గపరాః
జన్మకర్మఫలప్రదాం
క్రియావిశేష బహులాం
భోగైశ్వర్యగతిం ప్రతి

అని చెప్పినట్లుగా జ్ఞానరహితులు చేయు పట్టియు – భోగైశ్వర్యాలను ప్రసాదించు నవియునగు వివిధ క్రియాకలాపములను చేయునని తంత్రిగా, దాతగా భగవంతు నర్చింత మని అంటారు శ్రీ సీతారామయ్య గారు.

పితవా [illegible] దయను నిన్నమదిలోఁ
బ్రేమించి యర్థింతు స
ద్గతికి [illegible] [illegible] స్వా
ర్థ [illegible] [illegible]
వ్రతదానాదుల [illegible]
రం [illegible] [illegible]
గతిగానం గలమాయమాం కృతివిక
స్వస్థిన కల్పద్రుమా–75

సహజంగా శ్రీ సీతారామయ్యగారు జ్ఞానవైరాగ్య విషయము కావటముచేతనే అయినను చక్కని భాగవత భక్తి ఏర్ప డింది. కాలియుడు శ్రీకృష్ణుని

నీపాదకమల సేవయు,
నీపాదర్చకులతోడి నెయ్యమునునితాం
తాపార భూతదయయును, తాప స
మందార [illegible] దయ చేయఁగదే అని

ప్రార్థించినట్లుగా

పరమార్థ [illegible]. ప్రకృతి
[illegible] [illegible]
[illegible] [illegible] జ్ఞప్తి [illegible]
పరాత్పరత్వంబు, దీనత్వము
[illegible] [illegible] భక్తిప్రేమ [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
కే [illegible] కల్పద్రుమా–100

అని ప్రార్థింపరాని కవిరాజు ధుంఠిరాజు అందరు కోరుకొనేటట్లు కవిగా, గుర్తింపు కావాలని ఎప్పుడు ప్రయత్నించని నిష్కామకర్మ కవి సీతారామయ్యగారు.

జైమినికాలము నుండి నేటివరకు కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలాన్ని అనేక కవులు అనువదించినా అచ్చతెనుగు ప్రబంధంగా ప్రబంధీకరించిన మహాకవి శ్రీ సీతారామయ్యగారని చాలమందికి తెలియదు.

అచ్చతెనుగు ప్రబంధం వ్రాయటమంటే ఒక కాలు ఒక చేయి కట్టివేసి, వరదనీటి ప్రవాహములో ఎదురు ఈదుకొని గట్టుకు చేరుకోవడమే అని యీ అచ్చతెనుగు శృంగార శాకుంతల ప్రబంధానికి పీఠిక వ్రాసిన శ్రీ కేశిరాజు వెంకట నృసింహ అప్పారావుగారు స్తుతించారు. అయితే శ్రీ సీతారామయ్యగారికి ఇట్టి ప్రతిభావ్యుత్పత్తులెలా వచ్చాయి? అని యంటే శ్రీ సీతారామయ్యగారే "నేను సంస్కృతాంధ్రముల నే గురువునొద్ద నభ్యసింపలేదు. స్వయంకృషివలననే కొంతజ్ఞానము సంపాదించుకొంటి" నని దీనకల్పద్రుమ శతకములో చెప్పుకొన్నారు. ఆ శతకము తనకు ప్రథమప్రయత్నము కావటముచేత-సంస్కృతాంధ్రాలే గురువునొద్ద అభ్యసించకపోవటంవల్ల శతకంలో దోషములు దొరలియుండవచ్చునని కవిగారే మనవిచేసికొన్నారు. కాని 'శృంగార శాకుంతలము' అనే అచ్చతెనుగు ప్రబంధరచనాకాలమునాటికి మాత్రం వారి రచన ప్రౌఢిమ సంతరించుకొన్నది అని శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు; మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు; శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు ప్రభృతులు తమ అభిప్రాయములను ప్రకటించిరి.

"ఆంధ్రము - తెనుగు - తెలుగు"

— శ్రీ మంతెన సూర్యనారాయణరాజు

క్రీస్తుపూర్వం 1000 సంవత్సరాలనాడు 'ఐతరేయ బ్రాహ్మణం'లో వేదంలో నిర్వచింపబడినటువంటి శాస్త్రీక చర్చలు ఇతిహ్యాది గ్రంథాలలో 'ఆంధ్ర' శబ్దం కనిపిస్తుంది. పైదానికన్నా ఇంకా స్పష్టంగా ఆలోచిస్తే 200 A.D. నాడే తెలుగుభాష ఉంది. అంతకుపూర్వము కూడా ఉండి ఉండాలి. కాని ఇక్కడ ఆంధ్రశబ్దంమూచ్చట చెప్పదలచుకొంటున్నాము కాబట్టి ఆవిషయము వదిలేస్తున్నాము. తెలుగుగురించి ప్రత్యేకంగా చెప్తాను కాబట్టి, ఆ విషయము తర్వాత మనవిచేస్తాను.

విశ్వామిత్రుడు బలికాబోతున్న శునశ్శేపుడు అనే బాలుణ్ణి రక్షించుటకై అతనికి బదులు తన నూరుగురు కుమారులలో కొందరిని ఆస్థానంలోవుండి అతనిని కాపాడుమనెను. అందులో కొందరు పుత్రులంగీకారముగా వ్యతిరేకించారు. దానితో అతను ఆగ్రహించి, వెంటనే 'ఆంధ్రులు, అనే అంధ్రులు కండని శపించినాడనీ వారే ఈ ఆంధ్రజాతిగా ఏర్పడ్డారనీ, చెప్పబడుతూంది. దీనిని బట్టి మనము విశ్వసిస్తే 200 A.D. పూర్వం ఆంధ్రం అదే తెలుగు ఉండని నమ్మగలం.

అదేకాకుండా అష్టాదశపురాణాలలో 'దేశపరంగా, జాతిపరంగా 'ఆంధ్ర' అను దానిని ఉదాహరించినారు. సంస్కృత ప్రాకృతసాహిత్యాలలో కూడా ఉటంకించబడింది. మనదేశానికొచ్చిన 'Pliny' (ప్లినీ) అనే యూరప్ యాత్రికుడు హిందూదేశమును దర్శించడానికి వచ్చి-ఆంధ్రదేశములో గొప్పసైన్యం ఉందనీ, రాజ్యం స్థాపించారనీ వ్రాశాడు.

'మెగస్తనీసు' అను మరొక యాత్రికుడు భారతదేశాటనమునకు వచ్చి తన రచనల్లో కూడా ఆంధ్రుల నుదాహరించాడు. ఇంకోచోట 200 to 280 సంవత్సరాల మధ్యపాలించిన శాతవాహనులు ఆంధ్రులే అని పేర్కొనడం జరిగింది.

అసలు 'ఆంధ్ర' అనే పదాన్నిగురించి చర్చించాల్సి వస్తే ఇది మొదట జాతిపరంగా, ఆపిమ్మట భాషాపరంగా వాడబడింది. మరోముఖ్యవిషయమేమిటంటే మనుస్మృతిలో 'కారావర' స్త్రీ యందు నిషాదునకు జన్మించి గ్రామము వెలుపల నివసించేవారే ఆంధ్రు అని చెప్పబడింది. రామాయణము కిష్కింధా కాండము లోను ఆంధ్రజాతిని, గూర్చిన ప్రస్తావన వుంది.

అశోకచక్రవర్తి వేయించిన శాసనాల్లో 'గిర్నార్' శాసనంలో 'అంధపిరిందేసు' అని, షాబాజ్ ఘడీ శాసనములో 'అంధప్రలిదేసు' అని జాతిపరంగా ఈ 'ఆంధ్ర' శబ్దం పేర్కొనబడింది. ఇది 'ఆంధ్ర' శబ్దానికి వికృతి. సంస్కృత పురాణాలలో ముఖ్యంగా బ్రహ్మాండ, భాగవత, మత్స్య, వాయు, విష్ణు పురాణాల్లో 'ఆంధ్రభృత్యులు' అనేటటువంటి వంశము పేర్కొనబడింది. ఈపురాణాల్లోని ఆంధ్ర భృత్యులే ఆంధ్రు లని చరిత్రకారుల యూహ.

క్రీ. శ 4,5 శతాబ్దులకు చెందిన ప్రాకృత సాహిత్యములో ఒక గ్రంథములో 'ఆంధ

1945 లో దీనకల్పద్రుమ శతకం; 1959లో అచ్చతెనుగు శృంగార శాకుంతలం వెలుగులోనికి వచ్చినా కాలగమనంలో తెరచాటున పోతున్న యీ కావ్యాలను తిరిగి వెలుగులోనికి తేవలసిన కర్తవ్యం ఆంధ్రవిమర్శకులపైనెంతైనా ఉన్నది.' ***

తమ్' అని పేర్కొనబడింది. ఇది జాతి పరంగానే, వారు ఆంధ్రులేనని పరిశోధకుల అభిప్రాయము. అలాగే 6వ శతాబ్దానికి చెందిన 'జవాన్ పూర్' శాసనములో 'ఆంధ్రపతి, ఆంధ్రపేట' అనే పేర్లు వాడబడ్డాయి. ఈశానవర్మ వేయించిన ఒక తామ్రశాసనములో ఒక ఆంధ్రాధిపతిని గూర్చి వర్ణించబడినది. మరొకచోట ఉద్యోతనుని కావ్యమాలలో 'ఆంధ్రకుమార' అని జాతిపరంగా వాడుక చేయబడింది. పల్లవరాజప్రతినిధి అయిన శివస్కంధవర్మ వేయించిన 'మైదవోలు' శాసనములో మొట్టమొదట ఈ ఆంధ్రశబ్దం దేశపరముగా వాడబడింది.

మల్లదేవనందివర్మ క్రీ.శ 840 లో వేయించిన మాడియపూరు 'శాసనములో' 'ఆంధ్రమండలము' అని వాడుక చేసారు. వరాహమిహిరుడు కూడా క్రీ.శ 506లో తన 'బృహత్సంహిత'లో ఆంధ్రదేశాన్ని పేర్కొన్నాడు. చైనాయాత్రికుడు హ్యూయన్ సాంగ్ క్రీ.శ. 640 లో నేటి కృష్ణా, గోదావరీమండలాలతో సమానముగా గుర్తింపదగిన భూభాగాన్ని 'అంధ్రదేశము'గా నిరూపించాడు. దండి మహాకవి క్రీ.శ. 6?0లో తన దశకుమార చరిత్రలో 7వ ఉల్లాసంలో ఆంధ్రనగరాన్ని పేర్కొన్నాడు.

'శివజ్ఞాన సిద్ధియార్' అనే తమిళగ్రంథములోను 'ఆంధిరమ్' అనేది దేశంగా చెప్పబడింది. హేమచంద్రుని 'ప్రవచన సారోద్ధారమ్' అనే ప్రాకృత గ్రంథములో ఆంధ్రదేశపరంగా 'ఆంధ్ర' శబ్దముపయోగించబడినది.

భాషాపరంగా చూస్తే ఆంధ్రశబ్దం 'నంబపూడి' శాసనంలో కనబడుతుంది.

'తెనుగు' అనే పదం నన్నయగారి భారతంలో ఉపయోగించడం జరిగింది. అంతకంటె ముందుగా కన్నడవాఙ్మయ గురించి సందర్శిస్తే తెనుగుపదానికి పరిపుష్టత కనిపిస్తుంది

'తెనుగు లేటి – తెనుగు లేటుసెనది

కన్నడ కస్తురి=కన్నడం కస్తూరిగాంటిది అంటే అర్థ్యాన్నయ్యా తమిళం అర్థ్యాన్న మైనది అని ఇది విశ్వసించడము మన కేమీ ఇబ్బంది లేదు. తమిళులుమాత్రము ఒప్పరు, పోతే తెలుంగు, నుండి తెనుగు తెలుగు తెనుగు నుండి పుట్టినాయని కొందరు చెబుతున్నారు. నిజం పరిశీలిస్తే తెనుగు, తెలుగు అనే రెండు మార్పులు భాషాపరంగా స్వభావసిద్ధాలే!

ఇంకా శాస్త్ర వ్యుత్పత్తి పరంగా ఆలోచిస్తే తాన్ + అగు అనుశబ్దముల కూడిక వలన తెనుగుశబ్దం ఏర్పడిందని చెబుతున్నారు. అదీకాకుండా తేనెలాంటి మధురమైనభాష అని కూడా అంటున్నారు. మొదటిది గ్రియర్సన్ లింగ్విస్టిక్ సర్వేలో చెప్పింది. తెనుగు కన్నా తెలుగే ప్రాచీనమని ఒక అభిప్రాయం కూడా ఉంది.

మొత్తము మీద ఆంధ్రము-తెనుగు-తెలుగు అనేపదాలను ఒకే భాషకు పర్యాయ పదాలుగా వాడటంచేత ఇంతలో తేడా లేకుండా తెలుగునుగురించి వివరిస్తాను. తెలుగులో ఉన్న శాసనాల్లో తెలుంగ, తిలింగ, త్రిలింగ, తెలంగ, తెలుంగర్-అనే శబ్దాలు వాడబడ్డాయి. దాని వ్యుత్పత్తి పరిశీలిస్తే త్రిలింగశబ్దభవమని, ఆ మూడు క్షేత్రాలమధ్యగల దేశానికి చెందిన భాష కావడము చేత అనేరొచ్చిందని చెప్తారు.

ఈ తెలుగు అనే పదానికి ప్రాచీన కావ్యాలలో ప్రయోగము కనపడదు. బసవపురాణములో మాత్రము ప్రాసఘటితంగా ప్రయోగింపబడినది. మాఘటిక కేతన కూడా తెలుగు అనేమాట ప్రయోగించాడు అదే ప్రాసస్థానంలో వుంది తిక్కన తన నిర్వచనోత్తరరామాయణంలో ఉపయోగించాడు ప్రాకృతకావ్యాలలో తెలుగుశబ్దానికి పర్యాయ శబ్దాలుగా తిలింగ తెలింగ – దేశవిశేషంగా చెప్పబడ్డాయి. మార్కండేయ, వాయు పురాణాల్లోనూ దేశనామంగా ఉదాహరించబడింది.

తమిళంలోని 'తొల్కాప్పియా'నికి వ్యాఖ్యానమైన 'తిచ్చినార్' పదవివరణ సందర్భంలో పేర్కొనివాడులలో 'తెలింగం' అని వుంది. ఇది పదశతాబ్దానికి సంబంధించినది. ఇదే విధంగా 'కలింగత్తుప్పరణి' అనే తమిళగ్రంథంలో కూడా తెలుంగర్ అనే ఆంధ్రుడు చెప్పబడ్డాడు. అదేభాషలోగల 'నన్నూల్' అనే గ్రంథంలో కూడా 'తెలింగం' అనేదేశం ఉదాహరించబడింది.

కన్నడ భాషలో చూస్తే బసవపురాణంలో 'తెలుగు తెలుగ' అనేమాటలు ప్రయోగించారు అదే భాషలో 'కేశిరాజు' రచించిన 'శబ్దమణి దర్పణమ్' అనే పద్య వ్యాకరణంలో 'తెలుంగితి తెలిగితి' అనే శబ్దాలు ప్రయోగింపబడ్డాయి దీనిని బట్టి 2వ శతాబ్దంనుండి వాడుకలో నున్నట్టుగా తెలుస్తోంది.

'ధరత్రి పర్వత కాళేశ్వర-ద్రాక్షారామ సంజ్ఞ మొదలు త్రిలింగాకరముగల త్రిలింగదేశ జనపద కృతులన్' కాబట్టి 'త్రిలింగ' – తిలింగ-తెలుంగు-తెలుగుకూడ కావచ్చును.

త్రికలింగ శబ్దభవము తెలుగు అని చెప్పవారున్నప్పటికీ తూర్పు సాగర తీరాన్ని ఉత్కళింగ-మధ్యకళింగ-కళింగ నామాలతో వ్యవహరిస్తారు. గోదావరి నుండి మహేంద్ర గిరివరకూ కళింగము. ప్రస్తుతము గోదావరినుండి మహేంద్ర గిరివరకూ ఉన్నభాగము తెలుగుదేశంలోనే ఉంది. అంటే కళింగము త్రికళింగాలలో ఏకదేశము ఈ ప్రాంతంలో పూర్వప్రభువులు వేయించిన శాసనములలో 'త్రికళింగాధిపతి' 'త్రికళింగాలలో ఏకదేశము తికళింగాధిపతి' 'త్రికళింగ మండలాధిపతి' అని ఆయాపాలకులు పేర్కొనబడ్డారు.

ఆవిధంగా కూడా ఈ త్రికళింగశబ్దము కొన్ని మార్పులకు గురై తెలుగైన దని ఒకవాదము ఏకాకతా చెప్పేదేమంటే 'ఆంధ్రము-తెనుగు - తెలుగు - Jenty- వడుగ అనే నామాంతరాలు ఆయాకాలాల్లో మారుతూవచ్చాయి. ***